క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

కంబాలచెరువు: విద్యాశాఖ సమగ్రశిక్షాలో ఎంతో కీలక విధులు నిర్వహిస్తున్న పొరుగుసేవల ఉద్యోగుల జీతాల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక కోటగుమ్మం వద్ద గల జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని గురువారం ఏపీటీఎఫ్ శాఖ సందర్శించి తమ సంఘీభావం ప్రకటించింది. రాష్ట్ర మాజీ కార్యదర్శి వరుల అప్పయ్యశాస్త్రి, నగర అధ్యక్షుడు డేవిడ్ లివింగ్ స్టన్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ

రాజమహేంద్రవరం రూరల్: కర్నూలు జిల్లా మహానంది వ్యవసాయ కళాశాలలో జరిగిన ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మూడో విడత అంతర్ కళాశాలల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కల్చరల్ లిటరల్లీ మీట్‌లో రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్‌లో చంద్రశేఖర్, డిస్కత్రోలో వెంకటేష్ నాయక్, 3000 మీటర్లు, 1500 మీటర్లు పరుగులో మోక్ష, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగులో మహాలక్ష్మి ప్రియ బహుమతులు సాధించారు. క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్‌లో కూడా మంచి ప్రతిభ కనబరిచారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్యామరాజ్‌నాయక్ అభినందించారు.

న్యాయవాదుల నిరసన

కంబాలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ఏపీ భూహక్కుల చట్టంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందన్నారు. దీక్షలో రాజమండ్రి బార్ అసోసియేషన్ కార్యదర్శి కవి హనుమంతరావు, సూరపురెడ్డి తాతారావు, దాసరి అమ్ములు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

గండేపల్లి: విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందినట్టు స్థానిక ఎస్సై గణేష్ కుమార్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే...కడియం మండలం జేగురుపాడుకు చెందిన పంజాపు చక్రవర్తి (15) గండేపల్లిలోని కొప్పుల వీరన్నరెడ్డి ఆయిల్ పామ్ తోటలో కూలి పనికి వచ్చాడు. పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తూ 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి తలుపులయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

రాజమహేంద్రవరం రూరల్: జనవిజ్ఞాన వేదిక రూరల్ మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను స్థానిక సీతంపేట గ్రంథాలయంలో జిల్లా కోశాధికారి ఎస్.రవిబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కాతేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ, ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతులు, ప్రైవేటు పాఠశాలల విభాగంలో సద్గురు విద్యాలయం ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించాయి. వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ చైతన్య శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, సైన్స్‌పై సానుకూల దృక్పథాన్ని అలవర్చడానికి చెకుముకి పరీక్షలను ఏటా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆయన బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఈ.రాజు, జనవిజ్ఞాన వేదిక యూత్ కమిటీ సభ్యులు సీహెచ్ నిశ్చల్, పేరిశెట్టి శ్రీదేవి పాల్గొన్నారు.

కడియం: మండలంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు గురువారం బహుమతులు ఎంఈఓ లజపతిరాయ్, జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి టి.వసంతరావు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కడియం ప్రథమ, వీరవరం ద్వితీయ, దుళ్ల తృతీయ బహుమతులు సాధించాయి. ప్రైవేట్ పాఠశాల విభాగంలో ప్రథమ ద్వితీయ బహుమతులను కడియం శ్రీషిరిడి సాయి విద్యానికేతన్ విద్యార్థులు చేజిక్కించుకున్నారు.

పన్నుల వసూలు వేగవంతం చేయాలి

రాజమహేంద్రవరం సిటీ: ఆస్తి, ఖాళీ స్థలాలు, సీటిచార్జీలు, దుకాణాల అద్దె తదితర పన్నుల వసూలు వేగవంతం చేయాలని రెవెన్యూ సిబ్బంది, సచివాలయ పరిపాలనా కార్యదర్శులకు కమిషనర్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. 2023–24 రెండవ అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం ఉన్నందున, ఆ విషయంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.

ఎమ్మెల్సీ సాబ్జీ సంస్మరణ సభ

కడియం: ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని యూటీఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఈవీవీఎస్ ఆర్ ప్రసాద్ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షుడు వీవీ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి బి.అబ్బాయి అధ్యక్షతన గురువారం సాబ్జీ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.అనిత, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు, టీటీపీఎస్ నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రగతి సారథి.. పేదల పెన్నిధి

- కొనియాడిన వక్తలు
- ఘనంగా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు



సిటీ కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీ భరత్‌రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, కో ఆర్డినేటర్ శ్రీనివాస్



భవన నిర్మాణ కార్మికులకు బీమా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, గొందేశి శ్రీనివాసులురెడ్డి



పార్టీ రూరల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్



హుకుంపేటలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రిగా మరో పదికాలాల పాటు జగనన్నే కావాలని రాష్ట్ర ప్రజలందరూ ముక్త కంఠంతో కోరుకుంటున్నారని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. జగన్ పుట్టిన రోజు వేడుకలను గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సిటీ కార్యాలయంలో ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తూ, నవ శకానికి నాంది పలికిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలలో రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వడానికి పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలన్నారు. జగనన్న ఏ నిర్ణయమైనా పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే తీసుకుంటారన్నారు. రానున్న ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక అనేది ఒక్క సర్వే ఆధారంగానే కాకుండా లోతుగా పలు అంశాలపై అధ్యయనం చేసిన తరువాతే ఉంటుందన్నారు. పార్టీ నాయకులందరూ ఆయన నిర్ణయాలను స్వాగతిస్తున్నారని, ఎవరికీ ఎటువంటి అసంతృప్తి లేదన్నారు. కొంతమంది ఎంపీలను ఎమ్మెల్యేలు గా, అలాగే ఎమ్మెల్యేలను ఎంపీలుగా పోటీ చేయించేందుకు పార్టీ నేతగా జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వెనుక కూడా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తరువాతనే ప్రకటిస్తున్నారన్నారు. స్థానికంగా ప్రజలలో ఉన్న అభిమానం, చేసిన సేవలు, సర్వేలు, నెగ్గగలడని పూర్తి నమ్మకం తర్వాతే అభ్యర్థులను పార్టీ అధిష్టానం ఎంపిక చేస్తోందని తెలిపారు. టీడీపీ, జనసేన పార్టీలు ఎన్ని రాజకీయాలు చేసినా రాష్ట్ర ప్రజలు వాటన్నింటినీ చిత్తు చేసి మరోసారి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించడం ఖాయమన్నారు.

- కొత్తపేట సోమాలమ్మ గుడి సెంటర్లో జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి సుబ్రహ్మణ్యం, తులసి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సిరిబాల కుమారస్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
- వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పడాల పెద వెంకటేశ్వర్లు, అడపా రాజు సంయుక్త ఆధ్వర్యంలో కోటగుమ్మం వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, సిటీ కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్, సిటీ అధ్యక్షుడు అడపా శ్రీహరి కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు సంకిస భవానీ ప్రియ, కానుబోయిన సాగర్, గుర్రం గౌతమ్, పోలు విజయలక్ష్మి, మహ్మమద్ ఆరిఫ్, మానె దొరబాబు, మజ్జి అప్పారావు, పిల్లి నిర్మల, నక్కా నగేష్ పాల్గొన్నారు.

పారదర్శక పాలన

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని సచివాలయ వ్యవస్థ దినోత్సవంగా జరుపుకొంటున్నామని రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విప్పర్తి నిఖిల్‌కృష్ణ అన్నారు. పిడింగొయ్యి సచివాలయం –4లో గురువారం సాయంత్రం కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ సేవలు అందిస్తున్నారన్నారు. జిల్లా సంఘ అధ్యక్షుడు దాసరి రవితేజ, ఉపాధ్యక్షుడు గుబ్బల సామంత్ సక్సేనా, మండల అధ్యక్షుడు బందెల అశోక్ కుమార్, పెనుగులు చిన్నబాబు, కర్రి శేఖర్‌బాబు, ఎస్‌కే బాషా, యెలుగంటి నరేంద్ర నాయుడు, రొంగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

రాజమహేంద్రవరం రూరల్: మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మిండి నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు తాటికొండ విష్ణుమూర్తి, కొప్పినీడి ప్రసాద్ బాబు (రాజమౌళి)తో కలిసి చందన నాగేశ్వర్ కేక్‌కట్ చేశారు. వెయ్యి మంది పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు అందించారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను జగన్ అందించారన్నారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, వివిధ విభాగాల మండల అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ ఆకుల వీర్రాజు ఆధ్వర్యంలో హుకుంపేటలోని ఆయన కార్యాలయంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆకుల వీర్రాజు కేక్ కట్ చేసి పంచారు. పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.
- వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల తిరుపతిరావు(అను) ఆధ్వర్యంలో బొమ్మూరు వైఎస్సార్ సెంటర్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా బొమ్మూరు గ్రామ దేవత దోసాలమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు జరిపారు. ప్రముఖ న్యాయవాది, గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు గొందేశి శ్రీనివాసులు రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల విష్ణుచక్రవర్తి, పార్టీ గ్రామ అధ్యక్షుడు యెనుముల త్యాగరాజు కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్, పార్టీ సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, మాజీ ఉప సర్పంచ్ దాకే శ్రీను, సచివాలయ కన్వీనర్లు ఎలుగొండ చెల్లాయమ్మ, సద్గుణ రామారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కడియం మండలంలో..

కడియం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కడియంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి గిరజాల వీర్రాజు ఆధ్వర్యంలో వరి నాట్లతో జగన్ చిత్రపటం రూపొందించారు. రైతులతో కలిసి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. దుళ్లలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీను, మాజీ సర్పంచ్‌లు వెలుగుబంటి వెంకటాచలం, సాపిరెడ్డి సూరిబాబు, పార్టీ నాయకులు వార రాము, ఊటుకూరి శైలజ, అయినవిల్లి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, బడుగు ప్రశాంత కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రగ్గుల పంపిణీ

ధవళేశ్వరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ధవళేశ్వరం పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయం–1 వలంటీర్లు పారిశుధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ చేశారు.

క్షీరాభిషేకం

ప్రకాశం నగర్: గోకవరం బస్టాండ్ వద్ద గల జగనన్న మహిళా మార్ట్‌లో మహిళా సంఘాల ప్రతినిధులు, మెప్మా అధికారులు, సిబ్బంది గురువారం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు.



సోమాలమ్మ గుడి వద్ద చీరలు పంపిణీ చేస్తున్న పిల్లి సుబ్రహ్మణ్యం



పిడింగొయ్యిలో కేక్ కట్ చేస్తున్న నిఖిల్ కృష్ణ



దుళ్లలో కేక్ కట్ చేస్తున్న స్టాలిన్ తదితరులు

హరిత నగరంలా రాజమహేంద్రవరం

- ఎంపీ భరత్ రామ్
- ఉత్సాహంగా హరిత – యువత



మొక్కలు నాటుతున్న ఎంపీ భరత్ రామ్ తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: చారిత్రాత్మక రాజమహేంద్రవరాన్ని హరిత నగరంలా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని పేపర్ మిల్లు వద్ద డివైడర్‌లో యువత – హరిత (గో గ్రీన్ చాలెంజ్) కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ భరత్‌రామ్, సినీ నటి రతిక రోజ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు పాల్గొన్నారు. తొలుత జగన్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఎంపీ మాట్లాడుతూ దేశంలో 149 కోట్ల మందికి పైగా జనాభా ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటితే యావత్ దేశంలో హరిత విప్లవం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, టీకే విశ్వేశ్వరరెడ్డి, గుర్రం గౌతమ్ పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్



వేమగిరిలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



పిడింగొయ్యిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న విష్ణుమూర్తి

కడియం: రాష్ట్రంలో సంక్షేమానికి చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తారని మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. వేమగిరి సచివాలయం 3 పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న విష్ణుచక్రవర్తి పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. నోడల్ ఆఫీసర్ లక్ష్మి, పార్టీ నాయకులు చిలుకూరి రామకృష్ణ, బైవరపు నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో ప్రజాసంక్షేమం జగనన్నతోనే సాధ్యమని మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి అన్నారు. గురువారం సాయంత్రం పిడింగొయ్యి గ్రామసచివాలయం–4 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన, సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. సచివాలయ పరిధిలో సంక్షేమపథకాల లబ్ధి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు చీరా రాజు, అన్వేష్, యేసేబు, హుకుంపేట సొసైటీ చైర్మన్ బొప్పన సుబ్బారావు, పడాల వీరరాఘవరెడ్డి, శిరసపల్లి శంకర్, ఇబ్రహీం పాల్గొన్నారు.

కంటి వ్యాధులను సకాలంలో గుర్తించాలి

కంబాలచెరువు: అప్పుడే పుట్టిన శిశువుకు కళ్లమూతలు పడటం, కనిపించక పోవడం, నీరు కారటం వంటి సమస్యలను వెంటనే గుర్తిస్తే, మెరుగైన వైద్యం అందించి వాటిని నివారించవచ్చని ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆప్టోమెట్రిస్టులు, నేత్ర వైద్య నిపుణులకు రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీపై గురువారం స్థానిక జిల్లా ఆసుపత్రిలో శిక్షణ నిర్వహించారు. డాక్టర్ చైతన్య మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు కంటిని పరీక్షించాలని, సమస్యలు కనిపిస్తే చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ వసుంధర, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సంధ్య, కంటి వెలుగు పీవో డాక్టర్ లావణ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహావిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రా పేపర్ మిల్లు ప్రధాన గేటు ఎదురుగా పేపర్ మిల్స్ కార్మిక నేత ప్రవీణ్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఎంపీ భరత్ రామ్ గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేపర్ మిల్లు కార్మికులు కోరుకుంటున్న రీతిలో అగ్రిమెంట్ చేయిస్తామని, ఈ నెలాఖరులోగానే ఆ కార్యక్రమం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ వైఎస్సార్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా పని చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. కార్యక్రమంలో సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్ పాల్గొన్నారు.

మానవత్వంతో ఆదుకోవాలి



దివ్యాంగుల అవసరాలను తెలుసుకుంటున్న ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం రూరల్: విభిన్న ప్రతిభావంతులను మానవత్వంతో ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయ ఆవరణలో గురువారం దివ్యాంగుల ఉపకరణాల మంజూరు గుర్తింపు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలిమ్ కో (హైదరాబాదు) సంస్థ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చైర్లు, చంక కర్రలు, కృత్రిమ కాళ్లు, కాలిపర్స్, రోలేటర్లు, చెవిమెషీన్లు, వాకింగ్ స్టిక్‌లు మంజూరు చేసేందుకు లబ్ధిదారులను గుర్తించి, త్వరలో ఆయా పరికరాలను అందిస్తామన్నారు.

వృద్ధురాలికి కరోనా

కంబాలచెరువు: చాలాకాలం తర్వాత రాజమహేంద్రవరంలో తొలి కరోనా కేసు గురువారం నమోదైంది. దానవాయిపేటలో ఒక వృద్ధురాలికి (84) కరోనా సోకినట్లు తెలిసింది. ఆమె కొద్దిరోజులుగా జలుబుతో బాధపడుతోంది. ఒక ప్రైవేట్ ల్యాబ్‌లో కరోనా పరీక్ష చేయించుకోగా పాజిటివ్‌గా తేలింది. వైద్యశాఖాధికారులు ఆమె నుంచి శాంపిల్ సేకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఎటువంటి లక్షణాలు లేవు. కుటుంబ సభ్యులు ఆమెను ప్రత్యేక గదిలో ఉంచారు. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

న్యాయ విజ్ఞాన సదస్సు

కంబాలచెరువు: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో గురువారం వినియోగదారుల రక్షణ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి ఆ చట్టం తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

రామానుజన్ చిత్రాలతో 1729

రాజమహేంద్రవరం రూరల్: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ ముఖచిత్రంతో రామానుజన్ సంఖ్య 1729 ను రూపొందించారు. దీనిని డైట్ 2022–24 బ్యాచ్ ఛాత్రోపాధ్యాయులు ఆదర్శని, జయశీల, కీర్తి, యోగామృత, వెంకటేశ్వరి తయారు చేశారు.

బాలాజీపేటలో సేవా కార్యక్రమాలు

రాజమహేంద్రవరం రూరల్: ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి సేవలు అభినందనీయమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు గొందేశి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రాత్రి స్థానిక బాలాజీపేటసెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జక్కంపూడి రాజా పాల్గొని కేక్ కట్ చేశారు. శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో 500 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు, భవన నిర్మాణ కార్మికులకు రూ.10 లక్షల విలువైన బీమా పత్రాలను, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను జక్కంపూడి, గొందేశి పంపిణీ చేశారు.

వైఎస్సార్ సీపీలో 300 మంది చేరిక

గొందేశి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేనల నుంచి సుమారు 300 మంది జక్కంపూడి రాజా సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ జెండాను రూరల్ నియోజకవర్గంలో ఎగిరేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని జక్కంపూడి రాజా సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల చక్రవర్తి, హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, సూరంపూడి ప్రకాష్, రాయుడు ప్రసాద్, సీతారాం చరణ్, మురళి, కన్నా పాల్గొన్నారు.